రోడ్లపై చెత్త వేయొద్దు: కార్పొరేటర్



పూడిక తీయిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్‌నగర్, గురుగోవింద్‌సింగ్ నగర్‌లో డ్రైనేజీ పొంగిపొర్లుతోంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ జీహెచ్‌ఎంసీ సిబ్బందితో ఎయిర్‌టెక్ యంత్రం సాయంతో పూడికను తీయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉందని, చెత్తను రోడ్లమీద, బిల్డింగ్‌ల మధ్యలో వేయడం వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడతారన్నారు. చెత్తను ఆటో కార్మికులకు ఇవ్వాలని కాలనీ వాసులకు సూచించారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, రాందాస్‌గౌడ్, యాదగిరి, సంగమేష్, రాజుగౌడ్, సత్యరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 23, వంకాయ 35, బెండకాయ 45, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 35, కాకర 45, బీరకాయ 45, క్యాబేజీ 20, బీన్స్ 65, క్యారెట్ 60, గోబి పువ్వు 30, దొండకాయ 45, చిక్కుడు కాయ 50, గోరు చిక్కుడు 55, బీట్‌రూట్ 40, క్యాప్సికం 40, ఆలుగడ్డ 25, కీర 20, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 40, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 24, ముల్లంగి 6-8, చిలగడ దుంప 35, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 65, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

దివ్యాంగుడికి కృత్రిమ కాలు అందజేత



పోచయ్యకు కృత్రిమ కాలు ఏర్పాటు చేసిన ట్రస్ట్ సభ్యులు

హైదర్‌నగర్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట జిల్లా చిట్యాలకు చెందిన పోచయ్యకు ఏడాది క్రితం కాలు తీసివేశారు. కృత్రిమ కాలు పెట్టించమని తెలంగాణ దివ్యాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర కమిటీని కోరగా వారు శుక్రవారం కూకట్‌పల్లిలోని భారత్ వికాస్ చారిటబుల్ ట్రస్టు ద్వారా కృత్రిమ కాలు పెట్టించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, మహిళా నాయకురాలు యశోద తదితరులు పాల్గొన్నారు.



వందేమాతరం ఆలపిస్తున్న సీఐ నర్సింహరాజు, సిబ్బంది



సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో వందేమాతరాన్ని ఆలపిస్తున్న పోలీసులు

వందేమాతర గేయం ఆలాపన

కూకట్‌పల్లి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): వందేమాతరం గేయానికి 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా బాలానగర్ పోలీసులు శుక్రవారం గేయాన్ని ఆలపించారు. పోలీస్‌స్టేషన్‌లో బకిమ్‌చంద్ర చటర్జీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐ నరసింహరాజు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. వందేమాతరం గేయం స్వాతంత్ర్య ఉద్యమంలో దేశ ఐక్యతను పెంచిందన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు సరితారెడ్డి, హాజీ మియా, వినోద్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సైబరాబాద్ కమిషనరేట్‌లో..

హైదరాబాద్ సిటీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వందేమాతరం సామూహిక ఆలాపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.

వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లతో పాటు గచ్చిబౌలిలోని కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో సామూహికంగా ఆలపించారు. సైబరాబాద్ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ జె.ఎస్.కె.షమీర్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో శాంతిభద్రతలు, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరంలో ఈ గేయం ప్రేరణగా నిలిచిన విధానాన్ని, దేశ ఐక్యతను బలోపేతం చేసిన స్ఫూర్తిని సీనియర్ అధికారులు సిబ్బందికి వివరించారు.

‘మాగంటి సునీతను గెలిపించండి’

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతను గెలిపించాలని కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఓటర్లను కోరారు. శుక్రవారం ఎర్రగడ్డ డివిజన్ కల్యాణ్‌నగర్, సారథి సొసైటీలో మెదక్ ఇన్‌చార్జి కె.తిరుపతిరెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో మందడి పాల్గొన్నారు. కరపత్రాలు అందించి బీఆర్‌ఎస్‌కు ఓట్లు వేయాలని ప్రజలను కోరారు.



ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కార్పొరేటర్ నరసింహయాదవ్ ప్రచారం..

కూకట్‌పల్లి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను గెలిపించాలని ఓల్డ్‌బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్ కోరారు. శుక్రవారం ఎర్రగడ్డలోని సుల్తాన్‌నగర్, నేతాజీనగర్ మసీద్ సమీపంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ హయాంలోనే జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి జరిగిందని, కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

షీ టీమ్స్ ఆధ్వర్యంలో 24 జంటలకు కౌన్సెలింగ్

హైదరాబాద్ సిటీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): కుటుంబ తగాదాలు ఉన్న 24 మంది జంటలకు ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ల ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించి వారిని ఒక్కటిగా చేశామని సైబరాబాద్ ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ కె.సృజన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2 నుంచి 7వ తేదీ వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీటీమ్స్ ఆధ్వర్యంలో 140 డెకాయి ఆపరేషన్స్ నిర్వహించామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరిస్తున్న 83 మందిని పట్టుకున్నామని, వారిలో 73 మందిపై పెట్టీ కేసులు నమోదు చేశామన్నారు. మహిళా బాధితుల నుంచి 15 ఫిర్యాదులు వివిధ అంశాల్లో వచ్చాయని ఆమె వెల్లడించారు. మానవ అక్రమ రవాణాతో పాటు ఈవ్‌టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మికులు, సైబర్ నేరాలు వంటి వాటిపై రెండు బృందాలు వారం రోజుల పాటు ప్రత్యేకంగా పనిచేశాయని డీసీపీ తెలిపారు. మహిళలకు సంబంధించిన హెల్ప్ లైన్ నంబరు 181, పిల్లల రక్షణకు సంబంధించి హెల్ప్ లైన్ 1098కి ఫోన్ చేయాలని ఆమె సూచించారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

హైదర్‌నగర్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై నడిచి వెళ్తున్న వ్యక్తిని కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీలో నివసించే ఎం.వెంకన్న(48) శుక్రవారం ఉదయం రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకన్నకు తీవ్ర గాయాలు కావడంతో కారుతో ఢీ కొట్టిన వ్యక్తే అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించి వెళ్లిపోయాడు. అయితే చికిత్స పొందుతూ వెంకన్న మృతిచెందాడు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు లాడ్జిలు అద్దెకిస్తే చర్యలు

- కూకట్‌పల్లి పీఎస్ ఎస్‌హెచ్‌వో కేవీ సుబ్బారావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌హెచ్‌వో కేవీ సుబ్బారావు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): డబ్బు కోసం కక్కుర్తిపడి అసాంఘిక కార్యక్రమాలకు లాడ్జిల్లో రూములు ఇస్తే చర్యలు తప్పవని కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో కేవీ సుబ్బారావు హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం పీఎస్ పరిధిలోని లాడ్జిల ఓనర్లు, మేనేజర్లు, సెక్టార్ల ఎస్సైలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఇటీవల లాడ్జిలపై ఆకస్మిక తనిఖీల్లో తేలిన విషయాలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అవసరాన్ని బట్టి గదులు అద్దెకు ఇవ్వాలే కానీ.. తెలిసి మరీ అసాంఘిక కార్యక్రమాలకు ఇస్తే మాత్రం లాడ్జిలను సీజ్ చేయడం, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దంపతులు, చట్టబద్ధమైన కస్టమర్లకు అద్దెకు ఇస్తే సమస్య లేదని, డబ్బు కోసం ఎలాంటి ఐడీలు తీసుకోకుండా వ్యాపారం చేస్తే మాత్రం కఠిన చర్యలు ఉంటాయన్నారు. కస్టమర్ల నుంచి ఇబ్బందులు ఉంటే చెప్పాలని, అడ్డదారుల్లో వ్యాపారం చేయొద్దని సూచించారు.

మద్యం దుకాణం కోసం గ్రిల్స్ ఏర్పాటు

- ఆంధ్రజ్యోతి కథనంతో వెనక్కు తగ్గిన షట్టర్ యజమాని
- పండ్ల దుకాణం ఏర్పాటు చేస్తున్నట్లు బ్యానర్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



పండ్ల దుకాణం ప్రారంభిస్తున్నట్లు ఏర్పాటు చేసిన బ్యానర్

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ‘టెంపుల్ బస్టాపులో మద్యం దుకాణమా?’ అనే శీర్షికతో ప్రచురితమైన కథనం సర్కిల్ ఉద్యోగుల్లో చర్చకు దారి తీసింది. సోషల్ మీడియా గ్రూపుల్లో ఆంధ్రజ్యోతి వార్త హల్‌చల్ చేయడంతో అద్దె కోసం ఎంతకైనా తెగిస్తారా? ప్రజల ఇబ్బందులను పట్టించుకోరా? అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సదరు షట్టర్ ఓనర్ మాత్రం త్వరలోనే ఫ్రూట్స్ షాపు ఓపెన్ చేస్తున్నట్లు బ్యానర్ ఏర్పాటు చేశాడు. అయితే మద్యం దుకాణం విషయం పక్కదారి పట్టించడానికి ఇలా పెట్టారా.. నిజంగానే ప్రజల నుంచి వచ్చిన ఆగ్రహం వల్ల వెనక్కి తగ్గారా అన్నది తెలియాల్సి ఉంది. మరోవైపు గ్రిల్స్ ఏర్పాటు, పాదచారులు నడిచే ప్రదేశం కబ్జాపై టౌన్‌ప్లానింగ్ అధికారులు మౌనం వహించడంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

నేడు రమ్య గ్రౌండ్‌లో అయ్యప్ప మహాపడిపూజ

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని రమ్య గ్రౌండ్‌లో శనివారం సాయంత్రం 6 గంటలకు మహాపడిపూజ నిర్వహిస్తున్నట్లు కన్నెస్వామి పమ్మి అంజిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సన్‌రైజ్ ఇన్‌ఫ్రా ప్రాపర్టీస్ కంపెనీ సహకారంతో నిర్వహిస్తున్న మహాపడిపూజ అరుణ్ గురుస్వామి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. నంది అవార్డు గ్రహీత దేవతామూర్తుల అలంకారాలతో మనోజ్ స్వామి, ఎన్.వి.స్వామి భజన బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. అయ్యప్ప మాలధారులతో పాటు భక్తులు హాజరై పూజ అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించాలని కోరారు.



పూడిక తీయిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

రోడ్లపై చెత్త వేయొద్దు: కార్పొరేటర్

హైదర్‌నగర్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ పరిధిలోని పీజేఆర్‌నగర్, గురుగోవింద్‌సింగ్ నగర్‌లో డ్రైనేజీ పొంగిపొర్లు తోంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ జీహెచ్‌ఎంసీ సిబ్బందితో ఎయిర్‌టెక్ యంత్రం సాయంతో పూడికను తీయిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉందని, చెత్తను రోడ్లమీద, బిల్డింగ్‌ల మధ్యలో వేయడం వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడతారన్నారు. చెత్తను ఆటో కార్మికులకు ఇవ్వాలని కాలనీ వాసులకు సూచించారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, రాందాస్‌గౌడ్, యాదగిరి, సంగమేష్, రాజుగౌడ్, సత్యరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి కృత్రిమ కాలు అందజేత

హైదర్‌నగర్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట జిల్లా చిట్యాలకు చెందిన పోచయ్యకు ఏడాది క్రితం కాలు తీసివేశారు. కృత్రిమ కాలు పెట్టించ మని తెలంగాణ దివ్యాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర కమిటీని కోరగా వారు శుక్రవారం కూకట్‌పల్లిలోని భారత్ వికాస్ చారిటబుల్ ట్రస్టు ద్వారా కృత్రిమ కాలు పెట్టించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, మహిళా నాయకురాలు యశోద తదితరులు పాల్గొన్నారు.

వందేమాతర గేయం ఆలాపన

హైదరాబాద్ సిటీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషన రేట్ పరిధిలో వందేమాతరం సామూహిక ఆ లాపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిం చారు. వందేమాతరం గేయానికి 150 సంవ త్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరిం చుకొని కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లతో పాటు గచ్చిబౌలిలోని కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో సామూహికంగా ఆలపిం చారు. సైబరాబాద్ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ జె.ఎస్.కె.షమీర్ పర్యవేక్షణలో జరి గిన కార్యక్రమంలో శాంతిభద్రతలు, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరంలో ఈ గేయం ప్రేరణగా నిలిచిన విధానాన్ని, దేశ ఐక్యతను బలోపేతం చేసిన స్ఫూర్తిని సీనియర్ అధికారులు సిబ్బం దికి వివరించారు.




సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో వందేమాతరాన్ని ఆలపిస్తున్న పోలీసులు

బాలానగర్ పీఎస్‌లో..

కూకట్‌పల్లి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బాలానగర్ పోలీ సులు శుక్రవారం గేయాన్ని ఆలపించారు. పోలీస్‌స్టేషన్‌లో బకిమ్‌చంద్ర చటర్జీ చిత్రప టానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐ నరసింహరాజు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అందరూ కలిసికట్టుగా పనిచే యాలన్నారు. వందేమాతరం గేయం స్వాతంత్ర్య ఉద్యమంలో దేశ ఐక్యతను పెంచిందన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు సరి తారెడ్డి, హాజీమియా, వినోద్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చిత్రాలు అదుర్స్..





మాదాపూర్‌లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో విశ్రాంత ఐఆర్‌ఎస్ అధికారులు చిత్రీకరించిన పెయింటింగ్స్ సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. శుక్రవారం నుంచి ఈ నెల 10 వరకు ప్రదర్శన కొనసాగనుంది. మాజీ ఐఆర్‌ఎస్ అధికారులు నివేదిత, హర్మీత్ సింగ్, ఆర్‌కే మిశ్రా, మాయ మహేశ్వరి చిత్రీకరించిన పెయింటింగ్స్ ఆలోచింపజేస్తున్నాయి.

- హైటెక్ సిటీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి)

నేడు ట్రెక్ పార్కులో నేచర్ క్యాంప్

రాయదుర్గం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఫారెస్ట్ ట్రెక్ పార్కులో శనివారం సాయంత్రం 5 నుంచి ఆదివారం ఉదయం 10గంటల వరకు నేచర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎకో టూరిజం రంజిత్‌నాయక్ తెలిపారు. ఇందులో టీం బిల్డింగ్, టెంట్ పిచింగ్(గుడారాన్ని వేయడం) నోక్ట ర్నల్ వాక్, నైట్ క్యాంపింగ్, క్యాంప్ ఫైర్, ఉదయం బర్డ్ వాచింగ్, ట్రెక్కింగ్, నేచర్ ట్రయల్ వంటి కార్య క్రమాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే వారికి సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం, ఉదయం బ్రేక్‌పాస్ట్ అందిస్తామన్నారు. అదేవిధంగా ఆదివారం ఉదయం 6 గంటల నుంచి 9.30 వరకు బొటానికల్ గార్డెన్‌లో బర్డ్ వాక్ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు పాల్గొనవచ్చన్నారు. మరిన్ని వివరాల కోసం 94935 49399, 73823 07476 నంబర్లలో సంప్రదిం చాలని కోరారు.

షీ టీమ్స్ ఆధ్వర్యంలో 24 జంటలకు కౌన్సెలింగ్

హైదరాబాద్ సిటీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): కుటుంబ తగా దాలు ఉన్న 24 మంది జంటలకు కౌన్సెలింగ్ నిర్వహించి వారిని ఒక్క టిగా చేశామని సైబరాబాద్ ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ కె.సృజన శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2 నుంచి 7 వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీటీమ్స్ ఆధ్వర్యంలో 140 డెకాయి ఆపరేషన్స్ నిర్వహించామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజలకు ఇబ్బం దులు కలిగించేలా వ్యవహరిస్తున్న 83 మందిని పట్టుకున్నామని, వారిలో 73 మందిపై పెట్టీ కేసులు నమోదు చేశామన్నారు. మహిళా బాధితుల నుంచి 15 ఫిర్యాదులు వివిధ అంశాల్లో వచ్చాయని ఆమె వెల్లడించారు. మానవ అక్రమ రవాణాతో పాటు ఈవ్‌టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మి కులు, సైబర్ నేరాలు వంటి వాటిపై రెండు బృందాలు వారం రోజుల పాటు ప్రత్యేకంగా పనిచేశాయని డీసీపీ తెలిపారు. మహిళలకు సంబంధించిన హెల్ప్ లైన్ నంబరు 181, పిల్లల రక్షణకు సంబంధించి హెల్ప్ లైన్ 1098కి ఫోన్ చేయాలని ఆమె సూచించారు.

నలుగురు హ్యాష్ ఆయిల్ విక్రేతల అరెస్ట్

మియాపూర్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): హ్యాష్ ఆయిల్ విక్రయి స్తున్న నలుగురు వ్యక్తుల ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి 1.6 కిలోల హ్యాష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు. పోలీ సుల తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన సానియా(23), ఏపీకి చెందిన లక్ష్మి(40),దుర్గాప్రసాద్(21), పద్మదుర్గ(21) కొన్ని రోజులుగా హ్యాష్ ఆయిల్ విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ ఓడీ పోలీసులు, మియాపూర్ పోలీసులు గురువారం హఫీజ్‌పేట మంజుల రోడ్డులో అనుమానా స్పందంగా తిరుగుతుండగా వారిని విచా రించారు. హ్యాష్ ఆయిల్ విక్రయిస్తున్నట్లు వారు అంగీకరించారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.